వెలుగొస్తోంది

దేశెట్టి కేశవరావు

ఏవాళ్ళ మంచం మీది నించి లేచి లైటు వేశాడు కృష్ణారావు.

వెన్నెల్లాంటి వెలుతురు గదంతా పరుచుకుంది. అలవాటు లేని వెలుతురుకి అతడి కళ్ళు అరమూతలు పడ్డాయి.

మెల్లగా కళ్ళు తెరచి గడియారం వంక చూశాడు. పదిన్నరయింది.

“అబ్బ! యింకా చాలా టైముంది!” అని విసుగ్గా దీపం ఆర్పేసి మంచం మీద వచ్చి కూలబడ్డాడు.

నిద్దర రావటంలేదు. లేచి ఒక్క గుక్క నీళ్ళు తాగుదామనుకున్నాడు. నైట్ లాంపు గుడ్డి వెలుతురులో మెల్లగా నడచుకుంటూ వెళ్ళి, కూజాలో నీళ్ళు గ్లాసులో వొంపుకుని తాగాడు. అలవాటుగా చేతులు సిగరెట్టు పెట్టెకోసం వెతకబోయాయి కానీ వెంటనే ఆ పని విరమించుకుని మంచం మీదకి వచ్చి చేరాడు.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. పరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి,
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

మేము జీప్ పార్టులకు
రాజు అని ప్రజలు అంటారు



ఆర్.కె. ఆటో కార్పొరేషన్
7-A, ఉద్ధరోడు, మద్రాసు-2.



లిచెన్‌సా
వాడండి

వెలుగొస్తుంది

"ఇక ఇవాల్టికి సిగరెట్లు కాల్చకూడదు" అనుకున్నాడు. ఇప్పటికే గొంతంతా మండి పోతూ వుంది. మధ్యాహ్నం నించీ రెండు పాకెట్లయిపోయాయి.

గదిలో, బయటా నిశ్శబ్దం నాట్యమాడుతోంది. గడియారం ఆ నాట్యానికి "టిక్కు, టిక్కు"మని తాళం వేస్తోంది. కృష్ణారావు మనసు ఆలోచనలతో రెప రెప లాడ తోంది.

రేపు యీ పాటికి !

ఎంత సందడి, ఎంత సరదా! వేడుకలు, ముచ్చట్లు, సరసాలు, పరాచికాలు !

పెళ్ళికి ముందు ఒకసారి వాణిని ఒంటరిగా కలుసుకోవడం సాధ్యమవుతుందా ? మామూలుగా నయితే సాధ్యమే ! కానీ, పెళ్ళికొడుకు వేషంలో వుండగా ఎలా వెళ్ళడం ? అందరూ చూస్తారు. అడుగు కదలనివ్వరేమో ! అమ్మ గనక చూసిందంటే ! చెప్పాలా, అక్షింతలు అప్పట్నించే ప్రారంభం !

పోనీ, ఎలాగో అందరి కళ్ళూ కప్పి, తప్పించుకుని వెళ్ళామనుకో ! వాణిని కలుసుకున్నామనుకో ! ఏమంటుంది ? సిగ్గుపడుతుందా ? అందంగా కాటుక దిద్దిన చారడేసి కళ్ళతో చురుక్కున చూసి, చటుక్కున తల దించేసుకుంటుందా ?

అప్పుడేంజెయ్యాలి ? లలితంగా మృదువుగా గడ్డాన్ని పట్టుకుని, మొహాన్ని పైకెత్తి సొట్టబడిన బుగ్గలమీద చిటికె వేసి ...

ఆఁ, సింగినాదం ! అప్పుడు వీధుల్లో తనతో తిరుగుతున్నప్పుడు లేనిసిగ్గు, తనతో షికార్లకీ, సినిమాలకీ వచ్చినప్పుడు లేని సిగ్గు యిప్పుడు ముంచుకొస్తుందేం ?

ఏమో చెప్పలేం ! ఎంతైనా పెళ్ళికూతురు కదా ! అదేం ఖర్మమో, పెళ్ళికూతురు అనే టైటిల్ యిచ్చేటప్పటికి యీ దేశంలో ఆడకూతుళ్ళంతా నిద్రగన్నేరులాగా ముడుచుకుపోతారు. కాస్త సహజంగా వుండ కూడదూ! ఇన్ని చాదస్తాలుంటే యీ దేశం బాగుపడేదెప్పుడు ? అసలు యిలాంటి అసంగతపు ప్రవర్తనని దులిపి, తూర్పార బట్టకుండా రచయిత్రులంతా ఏం చేస్తున్నట్టు ?

తను వెళ్ళినప్పుడు, వాణి మామూలుగా "హలో, కృష్ణారావుగారూ ! రండి ! కూర్చోండి ! ఏమిటిలా వచ్చేశారు ? మీ వాళ్ళంతా ఏరీ ?" అని అడిగితే బావుణ్ణు.

"లేదండి ! వాళ్ళంతా విడిదింట్లోనే వున్నారు. నేనే, యీ పూరొచ్చాను కదా, మిమ్మల్ని ఓసారి చూసి పోదామని వచ్చానండి !" అంటాడు తను, నవ్వును అణుచుకుంటూ.

"అన్నట్టు మరిచేపోయాను. అభినందనలండీ ! మీరు పెళ్ళికొడుకు అవబోతున్నారటగా ! మా ఫ్రెండు చెప్పింది ! హార్టీ కంగ్రాట్యులేషన్స్ ... ఇంతకీ పెళ్లికూతురెవరో చెప్పారేంగారు !" అమాయకంగా అడుగుతుంది వాణి.

"చెప్పేయమంటారా?" సంకోచిస్తున్నట్టు అడుగుతాడు తను.

"చెప్పెయ్యండి సార్! పెళ్ళికొడుకయి వుండీకూడా, పెళ్ళికూతుర్లా బిడియం చూపిస్తారేమిటి?" అంటుంది వాణి.

"అయితే వినండి! 'వావిలిపూవు'లో మొదటి అక్షరం, 'ఆణిముత్యం'తో రెండో అక్షరం కలిస్తే..."

"అబ్బ! ఆగండాగండి! మీరేదో గళ్ళ నుడికట్టుల్లాగా ఆధారాలిస్తే మా వంటి వారికెలా అర్థమవుతుంది? క్లియర్‌గా చెప్పండి మరి!"

"క్లియర్‌గా చెప్పమంటారా? సరే, అయితే 'వానరం'లో మొదటి అక్షరం, 'శిరోమణి'లో ఆఖరు అక్షరం కలిపి చదువుకోండి! మీకే అర్థం అవుతుంది!"

వాణి ఉడుక్కుంటుంది!

తను ఉద్యోగంలో చేరినరోజు తనకింకా జ్ఞాపకం వుంది. సాయంత్రం ఆఫీసునుంచి 'మధులత' వేపు వెళ్తుంటే అకస్మాత్తుగా చిన్ననాటి స్నేహితుడు రమణారెడ్డి కనిపించాడు, జడ్డి వెధవలా నవ్వుతూ.

"ఓరి నువ్వేన్రటా! నేను పోల్చుకోలేకపోయాను సుమా!" అన్నాడు కృష్ణారావు విస్తుపోతూ.

"అవున్రా నాకు తెలుసు!! వీటి కంతటికీ నా పళ్ళు కారణం! నా ముందు పళ్ళు ఊడిపోబట్టే కదా, నువ్వు నన్ను సులభంగా పోల్చుకోలేకపోయావు!" అన్నాడు నిట్టూరుస్తూ.

"అవును! అదీ ఒక కారణమే! ఇంతకీ ఆ పళ్లెలా పూడాయి? కొంపదీసి ఏమన్నా"

"ఛ ఛ! లవ్ అఫేర్స్ కావు నీకు సందేహం అక్కరలేదు ఇది అశ్వమేధో పాఖ్యానంవల్ల కలిగిన ఫలితం!" అన్నాడు.

'అంటే?" అర్థంకాక అడిగాడు కృష్ణారావు.

"వోసారి జట్కాలో వస్తుంటే,గుర్రం కాలు తప్పి పడిన ఫలితం!"

"అలాగా!"

రమణారెడ్డి ముందుకువంగి రహస్యంగా అన్నాడు : "కానీ వొక్క విషయం. కిట్టని వెధవలు, నన్ను నన్ను... అదే... గాడిద తన్నడంవల్ల పళ్ళు విరిగ యని అనుకుంటుం టారు. నువ్వులాంటి కథలేవి నమ్మకేం?" అన్నాడు,

"ఛ ఛ! నేను నమ్మను. వొట్టు!" అన్నాడు సీరియస్‌గా వుండాలని యత్నిస్తూ.

తర్వాత వాడి గదికి తీసికెళ్ళి వాడువేసిన పెయింటింగ్సన్నీ చూపించాడు. "చూశావా యీ గా ధీబొమ్మ! ఇది డూప్లికేటు. దీని ఒరిజినల్‌ని పంతొమ్మిది వందల డెబ్బయిలో ముఖ్యమంత్రికి పర్సనల్‌గా ప్రజంట్ చేశాను. బాగుందా యీబొమ్మ" అని అడిగాడు.

'సూపర్బ్!" అని మెచ్చుకున్నాడు కృష్ణారావు.

లోగొంతులో అన్నాడు రమణారెడ్డి : "గిట్టని వెధవలు నేను యీ పెయింటింగుని గుంటూరులోని ఆర్టీసీ బస్‌స్టాండు దగ్గరున్న మహాత్మా స్టూడియోలో వేయించానని అనుకుంటారు. నువ్వులాంటి కథలేవీ నమ్మకేం?"

"ఛ ఛ! నీ సంగతి నాకు తెలీదు కన కనా!" అన్నాడు కృష్ణారావు

వాళ్ళింటిపక్కనున్న యిల్లే వాణివాళ్ళది. అప్పుడే ఆమెతో పరిచయం జరిగింది. వాణి చాలా గడుసుపిల్ల అని మొదట్లోనే గ్రహించాడు కృష్ణారావు. రమణారెడ్డి భేషజానికి తగినట్టుగా, అమాయకంగా మాటాడుతున్నట్టుగానే అతణ్ణి ఏడిపించేది. "రెడ్డిగారూ! ఈ చిత్రం యిదివరలో ఎక్కడో చూసినట్టు అనిపిస్తోందండీ! అయితేనేం, యిది ఒరిజినల్ కంటే వెయ్యిరెట్లు అద్భుతంగా వుంది!" అనేది. ఇదంతా పొగడ్తేననుకుని రెడ్డి ఉబ్బి పోయేవాడు. ఆమె చురుకు తనమూ, తెలివీ, అందం చూసి కృష్ణారావు ముగ్ధుడయ్యాడు. సహజంగా నెమ్మది వాడయిన అతడి ప్రవర్తనకి వాణి కూడా ఆకర్షితురాలైంది. తరవాత వాళ్ళ పరిచయం వృద్ధికావడమూ, మంచి స్నేహితుల్లాగా కలిసి తిరగడమూ క్రమ క్రమంగా జరిగింది. ఆ రోజు తలచుకుంటే టెక్నికలర్ కల లాగా వుంటవి. అయితేనేం ? యింతటి మధురమైన కలలో కూడా భయంకర వర్ణాల తుఫానులు రేగాయి. చివరి కంతా హాయిగా ముగియబోతోంది. తను కోరుకున్న అమ్మాయిని తను స్వంతం చేసుకోబోతున్నాడు ఇలాంటి అదృష్టం ఎంతమంది కుంటుంది ?

లైటు వేసి మళ్ళీ వాచీ చూశాడు. పదీనలభై అయిదు అయింది.

ఛ! యిలా కాదు. ఈ గడియారం త్వరగా నడవదు! కాసేపు కళ్ళుమూసుకుని పడుకుంటే ఆలోచనలని కట్టి పెట్టి, ఆనందానికి అడ్డుకట్టువేసి నిద్రపోవడానికి ప్రయత్నిస్తే కాలం యిట్టే గడిచిపోయినట్టు అనిపిస్తుంది.

కృష్ణారావు తలగడ సరిచేసుకుని, ఏసుగ్గా మంచం మీదికి వాలిపోయాడు.

* * *

పక్కనున్న మంచం మీది నుంచి సన్నగా గుర్రు వినిపిస్తోంది.

అసహనంగా సుందరమ్మ మంచం మీద రెండోవైపుకి ఒత్తిగిలింది. తల వెనకకి తిప్పి ఒకసారి ఆయనకేసి చూసింది అసూయగా.

"ఏం మనిషో! నిమ్మకి నీరెత్తినట్టు ఎలా నిద్రపోతున్నారో!" అనుకుంది సుందరమ్మ. తనకి మాత్రం నిద్ర రావటం లేదు. అసలు ప్రయాణం ముందుంచుకుని నిశ్చింతగా ఎలా నిద్ర పోగలుగుతారో ఆయన !

"ఆయన తత్వమే అంత !" అనుకుంది సుందరమ్మ. అమ్మాయి సంధ్యకి పెళ్ళి చేసినప్పుడు మాత్రం ! ఓ వైపున పందిరి వెయ్యడం, పెళ్ళి పనులూ, యితర వ్యాపకాలతో కాళ్ళు తొక్కుకుని తనూ, కుర్రాడూ సతమత మవుతూంటే, పడక కుర్చీలో కూర్చుని, నిమ్మాచీగా కునుకు తీస్తున్నారాయన. తనకి చిరాకెత్తి ఒక్క గావుకేక పెట్టేసరికి, గబుక్కున లేచి కూర్చుని, "అంతా రెడీ అయినట్టేనా ? నాకు తెలుసే సుందరం ! నువ్వు అసాధ్యురాలివి. గవర్నరు కావలసిన దానివి !" అన్నారు. ఎంత సిగ్గులేని మనిషో.

"ఇంతకీ ఇప్పుడు టయిమెంతయి వుంటుందో !" అనుకుంది సుందరమ్మ. పదో పదకొండో అయివుంటుంది అయిదున్నరకి ప్రయాణం. "కావలసినవన్నీ సర్దానో లేదో, !" అని ఆందోళన పడిందామె. పోనీ ఏమైనా మర్చిపోతే మాత్రం నష్టమేం ? మగ పెళ్ళి వాళ్ళకి ఆ మాత్రం సౌకర్యం చెయ్యకపోరు అనుకుంది. పైగా వాళ్ళు మంచి వాళ్ళలాగా వున్నారు కూడాను.

మొదట్లో తనీ పెళ్ళంటే ఎంత భయపడింది. వుద్యోగానికి ఏలూరువెళ్ళిన



వాడు ఆర్నెల్ల తర్వాత తిరిగొచ్చాడు. అదీ వెంటనే రమ్మని వైరిస్తే.

వాడొచ్చాక "ఒరేయ్ కృష్ణా! లాయరు రంగారావుగారు వాళ్ళమ్మాయిని మనకిస్తా మని అడగడాని కొచ్చారు. గిరిజ చక్కని చుక్క. కట్నాలనీ, లాంఛనాలనీ గట్టిగా అడగ కూడదనుకో! అయినా రంగారావు గారు మనకేమీ తక్కువ చెయ్యరు పెళ్లి

వెలుగొస్తుంది

కావలసిన పిల్లరింకా ఆయన కున్నారులే! అది వేరేమాట. మనవరకూ పెట్టిపోతలకు లోపంరాదు. నువ్వు అమ్మాయిని చూసి, 'వూఁ!' అన్నావంటే..." అంది తను.

"నేని పెళ్లి చేసుకోను!" అన్నాడు ఖండితంగా కృష్ణారావు.

"అంటే?" కోపంగా అడిగింది.

"అంటే అంతే!" అన్నాడు కృష్ణ.

"ఏమండీ వింటున్నారా? వాడేమంటు న్నాడో!" ఆందోళనగా అంది తను.

"వింటున్నా, వింటున్నా!" అని తల వూపారాయన.

"మరయితే వాడికి గట్టిగా చెప్పండి. యిది మనకి నచ్చిన సంబంధమనీ కాదన డానికి వీల్లేదనీనూ!"

"నీ కంటే గట్టిగా అరవలేనే, నాకు దగ్గు వస్తుంది!" అన్నారాయన.

"మీరేం చెప్పినా నే నొప్పుకునేది లేదు! నేను వాణినే పెళ్ళిచేసుకుంటా!" అన్నాడు కృష్ణారావు.

"అదెవ్రరానాయనా?" ఆమె గుండెల్లో రాయిపడింది. తను అనుమానిస్తూనేవుంది తన పుత్రుడిలాంటి తెలివి తక్కువపనేదో చేస్తాడని. ఏ కులమో ఏ గోత్రమో తెలి యదు. పోనీ డబ్బు! డబ్బు మాటేమిటి? ఎంత కనిష్టమనుకున్నా పదివేలు—పదివేలు నష్టం వస్తుందే! బాధపడిపోయింది తను

"నేను వాణిని పెళ్లి చేసుకోవడం నిశ్చయం... మీరు మీ పెద్దరికం నిలుపుకో దలచుకుంటే. వాళ్ల వాళ్లని కలుసుకుని 'తథాస్తు' అనిపించండి లేకపోతే మీకేమీ మిగలదు!" నిర్మొహమాటంగానే చెప్పాడు కృష్ణారావు.

ఆ మాటలకి తనెంత హైరానా పడిందో చెప్పడానికి సాధ్యం కాదు. "అడ్డాల నాడు బిడ్డలుగానీ..." అనుకొని గుండె దిటవు చేసుకుంది. నయాన, భయానచెప్పి మనసు మార్చాలని యత్నించింది. ఎంత ప్రయ త్నించినా వినలేదు కృష్ణారావు. చివరికి "మగపెళ్లివాళ్లం. మమ్మల్ని వాళ్లదగ్గరకు వెళ్లమంటావేమిట్రా?" అని అడ్డు చెప్పింది.

"ఏం, అలా వెళ్లకూడదని ఏమైనా

కేశ సంపదకు

రిటా

స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

ఆఫీసు ప్రాసీజరుందా?'' పెడసరంగా అన్నాడు కృష్ణ.

"సం ప్రదాయం..." అంటూ నీళ్లు నమిలింది తను.

"ఆఁ! గాడిదగుడ్డు!... ఏం చేస్తారో! మీరే వెళ్తారో, వాళ్ళనే పిలిపించుకుంటారో త్వరగా తేల్చేయండి!'' అని చివరి మాటగా చెప్పి. ఏలూరుకి వుడాయించాడు.

తనకి మనస్సు స్వాధీనంలోకి రావడానికి నాలుగైదు రోజులు పట్టింది. వున్న వొక్క కుర్రాడూ ముచ్చట పడుతున్నాడు. వాడి ఆనందమే తమ ఆనందమని చివరికి నిశ్చయానికొచ్చింది. వాళ్ల స్థితిగతులేమిటో పరిశీలిద్దామని వాళ్ళ వూరుకి బయలు దేరింది.

తను ఫలానా అని తెలిసేసరికి వాళ్ళెంతో ఆదరం చూపారు. అమ్మాయి కూడా తనకి నచ్చింది. అరమరికలు లేకుండా, చురుగ్గా తిరిగే అమ్మాయిని చూసి తను కూడా సంతృప్తి చెందింది. అయితే డబ్బు విషయం ఓమూల బాధిస్తూనే వుంది.

"మా కృష్ణకి పదివేలిస్తామని వస్తున్నారు'' అంది బింకంగా.

"పదివేలాండి? అంతకి మేంతూగలేం'' అని నీళ్ళు నమిలాడు వియ్యంకుడు.

"మాకున్నది వాణి ఒక్కర్తే. ఎలాగో తల తాకట్టుపెట్టి మీ ముచ్చటలు తీరుస్తాం'' అంది వియ్యంకురాలు.

సుందరమ్మ మనస్సు తేలికపడింది. ఎలాగైతేనేం తన కోరిక అన్నింటికీ వాళ్లొప్పుకున్నారు. ఒకవేపు కొడుకుకోరిన అమ్మాయే దొరికింది, మరోవైపు తన ముచ్చటా తీరింది. ఆమె మనస్సు సంతోషంతో నిండిపోయింది.

"పైమెంతై వుంటుందబ్బా?'' అసుకుంది సుందరమ్మ. "ఆఁ! పదో పదకండో అయి వుంటుంది! ఇంకా ఏడెనిమిది గంటలుంది ప్రయాణం. కాసేపు పడుకుంటేసరి!

నిశ్చింతగా గుర్రుపెడుతున్న భర్త వేపు ఓసారి అసూయగా చూసి తలగడా సర్దుకుని పడుకోవడానికి ఉపక్రమించింది.

*   *   *

మేఘాలేసి యీదరగాలి వీస్తున్నా నర్సయ్యకి చలివెయ్యడంలేదు. ఆనందం ఆవిర్లు ఆవిర్లుగా లేచి వొంట్లోంచి వెళికి వస్తోంది.

"ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలి?'' అన్న ప్రశ్న నర్సయ్యని బాధిస్తోంది. ఆనందం కలిగించే బాధ అది. వూపిరి సల్పుకోనివ్వని బాధ అది.

ఇవాళెంతో మంచిరోజు. బస్సుస్టాండు నుంచి వచ్చి, జట్కా స్టాండుకి వచ్చి, గుర్రానికి గడ్డి పడేసి లైటు వెలుతురులో నుంచున్నాడు. అదృష్టం వెతుక్కుంటూ వచ్చినట్టు చినబాబు వచ్చాడు. క్రిష్ణబాబంటే తనకెంతో యిది. చిన్నప్పట్నించీ తనదగ్గరెంతో చనువు. సాయంత్రమయ్యేటప్పటికి తన జట్కాలో అలాతిప్పి తీసుకు రావలసిందే. బాబుగారింటినుంచి ఎవరెక్కడికి వెళ్ళవలసి వచ్చినా తన జట్కా హాజరు కావలసిందే. పెదబాబుగారు కూడా అడగాల్సిన పనిలేకుండా, కిరాయి యిచ్చేస్తారు కాస్త ఎక్కువే యిస్తారు.

"తీసుకోరా నర్సయ్యా!'' అనేవారు.

"ఇదేంటిబాబూ! ఇంతిచ్చేశారేంటి?'' అని తనంటే "వుంచుకోరా! పిల్లలుగలాడివి. ధరలు చూద్దామంటే రాకెట్లలాగా ఆకాశంలోకి వెళుతున్నాయి. వుంచుకో!''

అలాంటి బాబుగారబ్బాయి, క్రిష్ణబాబు తనని వెతుక్కుంటూ వచ్చారు.

"ఒరేయ్ నర్సయ్యా!'' అన్నాడు క్రిష్ణబాబు. ఆ కంఠధ్వనికి తను తృళ్లిపడి తలెత్తి చూశాడు. "ఏంటిబాబూ! ఇలా వచ్చేశారేంటి?...షికారుకెళ్తారేటి?జట్కా కట్టమంటారా?'' అనడిగాడు నర్సయ్య.

క్రిష్ణబాబు నవ్వేశాడు. "షికారుకికాదు తేరా! రేపు ప్రొద్దుటే ప్రయాణం ఏలూరు ట్రయినుకి. అయిదుకల్లా ఇంటికి జట్కా తీసుకుని వచ్చెయ్యి'' అన్నాడు.

"ఏంటి బాబూ! ఏంటి కత? అందరూ ఎళ్తున్నారేటి?''పరాచకమాడాడు నర్సయ్య.

"నా పెళ్లిరా నర్సయ్యా! రేపు!'' అన్నాడు క్రిష్ణబాబు.

"అబ్బో! పెళ్లి చేసేసుకుంటున్నారన్న మాట. మరి సంజమ్మగోరు రాలా?'' అనడిగాడు.

"సంధ్య వాళ్లాయనతో కలిసి అలాగే వస్తుందట!''

"భలే! చినబాబూ, నాకెంత ఆనందంగా వుందో బాబూ!... మీ ప్రయాణానికి జట్కాకట్టే అదృష్టం కూడా నాదే బాబూ!'' అన్నాడు నర్సయ్య.

"అదృష్టం సరేలేవోయ్ రైలు తప్పించెయ్యగలవు! కాస్త ముందుగా వచ్చేయ్! నీ డొక్కు గుర్రం స్టేషను కెళ్లడానికి అరగంటైనా పడుతుంది!'' అన్నాడు క్రిష్ణబాబు.

"అలాగంటారేంటండీ! చూడండి పంచకల్యాణిలాగా ఎళ్తుంది... మరి నాకేటండి బవుమతి?'' అనడిగా .

"సర్లేరా! ఎప్పుడూ బహుమతిఅంటూ కూర్చుంటావ్..."

"అదెలాగండి! మేమడగాల! మీరియ్యాల! అందులోనూ, పెళ్లికొడుకుని తీసికెళ్ళేవోణ్ణిగదా..."

"సరే, సరే! చూడు నాన్నగార్ని అడగమాకు. అయిదు రూపాయలిస్తాలే...



వనితలకు మనవి

కొత్తరకం వంటలు క్లుప్తంగా వ్రాసి పంపితే త్వరగా పరిశీలించ వీలు —సం.

శ్రీమతి మండపాక సుభద్రమూర్తి

26-1-1926 :: 19-1-78

శ్రీమతి సుభద్రమూర్తి (శ్రీ మండపాక శ్రీరామ మూర్తి Retd Budget Officer TISCO – గారి ధర్మపత్ని) సాంఘిక సేవా పరాయణురాలు, స్థానిక ఆంధ్ర మహిళాసమితి మాజీ ఉపాధ్యక్షురాలు, ఆంధ్ర నాటక సాహిత్య సంఘ జీవిత సభ్యురాలు, అఖిల భారత మహిళాసమితి (AIWC) సభ్యురాలు, భర్తతో యావద్భారతదేశము, నేపాలు పర్యటించి, అనేక పుణ్యక్షేత్రములను దర్శించిన వారు, ఆపదలో ఉన్నవారికి, నిర్భాగ్యులకు అనేకులకు ఉచితరీతిని సహాయము చేసిన వారు, ప్రేమస్వరూపిణి, దైవభక్తురాలు, సుమంగళిగా పింగళనామ సం. పుష్య శుద్ధ ఏకాదశి లక్ష్మీవారం రాత్రి గం. 11 ని 10 లకు మమ్ములను దుఃఖ సముద్రములో ముంచి స్వర్గవాస అయినారు. వారి ఆత్మకు శాంతిని ప్రసాదించ భగవంతుని ప్రార్థించుచున్నాము.

కుమారులు:— మండపాక విశ్వనాథం, మండపాక భగీరథరావు.

కుమార్తెలు :— శ్రీమతి సోమయాజుల సత్యకృష్ణ, శ్రీమతి సరస్వతుల జగత్‌రావు, కుమారి మండపాక లక్ష్మి.

అల్లుళ్లు:– సోమయాజులు నరసింహమూర్తి, H S.C.L., Bhilai

సరస్వతుల వెంకటరావు. SERly, Waltair R.S. Commercial)

C/43 B- Biock, Pardesipara,
Sonari JAMSHEDPUR–831011.

వెలుగొస్తుంది

ముందుగా వచ్చెయ్యి మరి! మర్చిపోకూ!..'' అంటూ వెళ్లిపోయాడు క్రిష్ణబాబు.

అబ్బ! అయిదు రూపాయలు! అంటే కనీసం నాలుగు రూపాయలన్నా లాభం! ఏం చెయ్యాలి? ఈ నాలుగు రూపాయలతో ఏం చెయ్యాలి?

కుర్రదానికి పరికిణీ కొనొచ్చు! దానికొక జాకెట్టు గుడ్డ తెచ్చిస్తే? బండి చక్రానికో ఆకు విరిగింది. దాన్ని వేయిస్తే? కుర్రాడికి కొత్త పలక కొనివ్వాలి. వెధవ. వాడు బాగా చదువుకుంటాడు. తనకి జోళ్ళు సరిగాలేవు ఎండల్లో కాళ్ళు మాడుతున్నాయి. అడుగున ఓ టైరుముక్క వేసి, మేకులు కొట్టిస్తే మరో రెండేళ్ళు లాగేయొచ్చు.

ఏదో చేయొచ్చు. ఎన్నయినా చేయొచ్చు. ప్రస్తుతానికి టైముకి జట్కా తీసుకుని బాబుగారింటికి వెళ్లాలి.

అవును, టయిమెంతయి వుంటుందో? సెకండ్ షో విడిచినట్టున్నారు. ఛ! అసలు చుక్కలయినా కనబడకుండా ఆకాశంనిండా మేఘాలు. కాస్త చిన్న కునుకు తీసివేస్తే? అమ్మో, మొద్దునిద్ర పట్టేసిందంటే రైలు తప్పిపోద్ది. చినబాబుగారు చెప్పారు కూడానూ, కాస్త ముందుగా రమ్మని. ఓ చుట్ట కాల్చుకుని లేస్తే నిద్ర ఎగిరి పోతుంది. కాసేపు అటూ యిటూ చూస్తే అయిదయి పోతుంది. కిరాయికి వెళ్లొస్తే అయిదు రూపాయలు చేతిలో పడతాయి. వాటితో ఏంచేయాలన్నది తర్వాత ఆలోచించొచ్చు.

ఆనందంతో చుట్ట తీసి, ముట్టించి, గుప్పు గుప్పున పొగ వదిలాడు నర్సయ్య.

* * *

పై సర్దుకుంటున్న కృష్ణారావు ''బాబుగారూ!'' అన్న పిలుపు విని వీధి తలుపు దగ్గరి కెళ్లాడు.

ప్రయాణానికి సిద్ధమై సుందరమ్మ కూడా ఆదరాబాదరాగా అటువేపొచ్చింది.

''అరే! అప్పుడే లేచి సిద్ధమై పోయావేమిట్రా! ఇంకా లేపుదామనుకుంటున్నాను!' అందామె.

''ఎందుకోనరిగా నిద్ర పట్టలేదమ్మా!'' సిగ్గుపడుతూ అన్నాడు కృష్ణారావు.

ఆ మాటలకి సుందరమ్మ ''అవును! నాకూ ఎందుకో నిద్దబట్టలేదు... అయినా ప్రయాణం ముందుంచుకుని నిద్ర పోవడమెలా?'' అంది.

కృష్ణారావు ''అదే, అదే! నాకూ అందుకే నిద్ర పట్టలేదు!'' అన్నాడు, తన మానసిక పరిస్థితిని దాచుకునే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ.

''నర్సయ్య వచ్చేసినట్టున్నాడ్రా కృష్ణా! చూశావా! వేళైపోయిందన్నమాట! మి నాన్నగారింకా నిద్ర లేవలేదు. నువ్వు వెళ్ళి ఆయన్ని నిద్ర లేపు! నేను తలుపు తీసి సామాన్లు జట్కాలో పెట్టిస్తాను''అందామె.

కృష్ణారావు యింటో కెళ్లాడు. ''టైమెంతయిందిరా నర్సయ్యా?'' అని అడిగింది సుందరమ్మ తలుపు తీసి.

''తెలీదమ్మగారూ. అయిదయి వుంటుంది. యింతట్లోనే వెలుగొచ్చేస్తుంది!'' అన్నాడు నర్సయ్య.

''సామాన్లు తీసుకొచ్చి జట్కాలో సర్దు!'' అని వాడికి పురమాయించి, సుందరమ్మ యింట్లో కెళ్లింది. గదిలోకి

ఆంధ్రలో ఎన్నికలొచ్చాయి!

ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ వోటర్లు 1,42,75,524 మంది వున్నారు. పురుష వోటర్లు 1,40,50,950 మంది వున్నారు. మొత్తము అసెంబ్లీ నియోజక వర్గాలు 294. మొత్తము పోలింగు కేంద్రాలు 37,300.

* * *

తూర్పు గోదావరిజిల్లాలో వోటర్లు, అసెంబ్లీ నియోజక వర్గాలు, పోలింగు కేంద్రాలు సంఖ్య మన రాష్ట్రంలో అన్ని జిల్లాలకన్నా ఎక్కువ. ఈ జిల్లాలో 20,43,713 మంది వోటర్లు వున్నారు. 21 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 2697 పోలింగు కేంద్రాలు ఏర్పాటైనాయి.

* * *

ఆదిలాబాదు జిల్లాలో వోటర్లు చాలా తక్కువ. పోలింగు కేంద్రాలు మన రాష్ట్రంలో అన్ని జిల్లాలకన్నా అంచేత తక్కువ. ఈ జిల్లాలో 7,60,023 మంది వోటర్లు వున్నారు. పోలింగు కేంద్రాలు 1,015 వున్నాయి. తక్కువ నియోజకవర్గాలువున్న మూడు జిల్లాలు ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం. ఈ మూడు జిల్లాలలో ఒక్కొక్కచోట్ల 9 సంతున మాత్రమే అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నాయి.

[సేకరణ : ప్రసాద్]

మీకు తెలుసా?

★ మానవేతిహాస చరిత్రలో చిన్నవి పెద్దవి అన్నీ కలిపి 14 వేల యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాలవల్ల దాదాపుగా 4 వేల మిలియన్‌ల జన నష్టం జరిగింది. ఇది ప్రస్తుత ప్రపంచ జనాభాకు దాదాపుగా సమానం.

★ మొదటి ప్రపంచ యుద్ధంలో 9.5 మిలియన్‌ల మంది నిహతులయ్యారు. 20 మిలియన్‌ల మంది క్షతగాత్రులయ్యారు. ఈ యుద్ధానికైన ఖర్చు మొత్తం 359, 900 మిలియన్ల డాలర్లు 58 మిలియన్ల డాలర్ల విలువగల ఆస్తినష్టం సంభవించింది.

★ రెండవ ప్రపంచ యుద్ధంలో సంభవించిన జన నష్టం 50–55 మిలియన్ల మంది. ఇందులో 27 మిలియన్ల మంది యుద్ధ రంగంలో మరణించారు యుద్ధాన్ని ప్రారంభించిన దేశాలు సైనిక ఖర్చులు, సంభవించిన యుద్ధ నష్టాల మొత్తం విలువ 40 లక్షల మిలియన్ల డాలర్లు.

★ 50–60 దశకాల్లో ప్రపంచ సైనిక ఖర్చుల మొత్తం 20,00,000 మిలియన్ డాలర్లు. 1976 లో అంచనాల ప్రకారం ప్రపంచ దేశాలు సైనికావసరాల మీద పెట్టిన ఖర్చుల మొత్తం 3,80,000 మిలియన్ డాలర్లు. గత దశాబ్దంగా యీ ఖర్చులు సగటున 2.5 శాతం చొప్పున పెరుగుతున్నాయి.

★ ఒక ఆధునిక అణు విమాన వాహక నౌక నిర్మించడానికి షుమారుగా 5 వేల మిలియన్ల డాలర్ల ఖర్చు అవుతుంది ఒక అణు క్రూయిజర్ నిర్మించడానికి అయ్యే ఖర్చు వెయ్యి మిలియన్ల డాలర్లు, అణు జలాంతర్గామి నిర్మించడానికి వెయ్యి మిలియన్ల డాలర్లు, ఒక క్రూయిజ్ మిస్సైలు తయారు చేయడానికి **ఒక** మిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా.

— సేకరణ: వసంత.

ఎప్పి భర్తని చూసి "అయ్యో రామా! మీరింకా లేవనేలేదా? సర్వయ్య కూడా వచ్చేశాడు జట్కా తీసుకుని!" అంది.

"ఏవిటే!" అని మూలిగాడాయన.

"ఏవిటేవిటి! లేచి ముఖం కడుక్కుని కాఫీ తాగండి. జట్కా వచ్చేసింది...ఏరా! కృష్ణా! టయిమెంత యింది?" అనడిగింది.

"టైంపీస్ ఆగిపోయిందమ్మా! కీ యివ్వలేదుగామోసు!" అన్నాడు కృష్ణ.

ఇంటి యజమాని ఠాపీగా లేచి కూర్చున్నాడు. ఏవిటే యీ గోల అర్ధరాత్రి అంకాళమ్మ సివాలు అన్నట్లు అన్నాడు విసుగ్గా.

"అవునవును మీ కలాగే వుంటుంది... అయిదయిపోయి వుంటుందన్నాడు సర్వయ్య. ఇప్పటికైనా లేచి త్వరగా తెమలండి. లేకుంటే ఆనక అవస్థ పడాల్సి వస్తుంది!" అంది పెడసరంగా సుందరమ్మ.

"ఏవిటేవిటీ? అయిదయిందా! విచిత్రంగా వుందే'" అన్నాడాయన తాళాల కోసం జేబులు తడుముకుంటూ.

"మీ కన్నీ విచిత్రంగానే వుంటాయ్. ముందు లేవండి!" అంది.

"అదికాదే! అయిదయితే నాకు తప్పకుండా మెలకువ వస్తుంది!" అన్నాడాయన అలమారా తాళం తీస్తూ.

"అవునవును. మెలకువ వస్తుంది. కానీ యివాళ పూరికెళ్తున్నాంగా! అందుకని మీకు మెలకువ రాలేదు!" అందామె.

ఆయన అలమారా తెరచి, దానిలోకి చూసి, గట్టిగా నవ్వాడు. ఒక నిముషం పాటు అలా నవ్వుతూనే వున్నాడు.

"ఏంటండీ! ఆ నవ్వు! దయ్యంపట్టినట్టు. చుట్టుపక్కల యిళ్లవాళ్ళని కూడా లేపేస్తారాయేం!" అంది కోపంగా, సామాన్లు సర్వయ్యకి అందిస్తూ.

ఆయన సంబాళించుకుని "ఏమోడు, సుందరం! నువివాళ ఏమైనా కాస్త కునుకు తీసావా?" అనడిగాడు.

"బాగా నేవుంది మీ ధోరణి ఒకపక్క ప్రయాణం, ఒక ప్రక్క గుర్రుకొట్టి మీరు నిద్రపోవడం, ఒక పక్క అన్ని సామాన్లూ సర్దానో లేదో అనే ఆందోళన..."

"అంచేత నిద్రపోలేదంటావు అవునా?"

"నాకు మీలాగా నిద్రపోవడం రాదు! ఎన్ని పనులున్నా మొద్దులాగా నిద్రపోవడం నాకు రాదు సుమా" అందామె కోపంగా.

ఆయన నవ్వాడు. "అవునవును! నాకు తెలియదు గనకనా!...ఒరే! కృష్ణా! నువ్వైనా ఏమన్నా నిద్రపోయావ్రటా!"

"నేను, నేను..." అని నీళ్ళునమిలాడు కృష్ణారావు.

"అవున్లే! కోరుకున్న అమ్మాయిని పెళ్లి జేసుకుంటున్నాననే సంతోషంతో నీకు నిద్ర పట్టలేదు, ఆశించిన కట్నం అందుతుందని మీ అమ్మకి నిద్ర పట్టలేదు... ఇంతకీ యిప్పుడు టైమెంతయిందో తెలుసా?" వాచీని చేతిలో పట్టుకుని అడిగాడాయన.

తల్లీ కొడుకూ, మౌనంగా వున్నారు.

"చూడండి, యిప్పుడు మూడూ పది అయింది ఇప్పట్నించే వెళ్లి స్టేషన్లో కూర్చుంటారేమిటి?" అనడిగాడు ఆయన మళ్ళీ పగలబడి నవ్వుతూ.

"చాల్లేండి మీ వెటకారాలూ మీరూనూ. ప్రయాణం ఆందోళనతో వుంటే ఎవరికైనా అలాగే వుంటుంది. అందరూ మీలాగే వుండరు దండోస్తుంది అంటె వండుకు తిని వెళ్దామనే రకం!" అని దెప్పింది సుందరమ్మ.

"అదికాదు నాన్నా... మరి, మరి... సర్వయ్య... వాడుకూడా వచ్చేశాడే! వాడెందుకు నిద్రపోలేదంటావ్? నీ టైము తప్పేమో!" అన్నాడు కృష్ణ.

"ఒరే అబ్బాయ్ సూర్యుడు ఆలస్యంగా వుదయించొచ్చు. నక్షత్రాలు గతులు తప్పవచ్చు కాని నా గడియారం వుందే... ఇది తెల్లోడు యిచ్చిందిరా! నా సర్వీసుకి మెచ్చి నాకు బహుమతి యిచ్చాడు. ఇది మాత్రం తప్పదు... ఇక సర్వయ్య సంగతంటావా? వాడికి ఏదో డబ్బు ఆశ చూపించివుంటావు వాడి బహుమతి సంబరంలో వాడికి నిద్ర పట్టి వుండదు. అంతేనా సర్వయ్యా?" అనడిగాడాయన అప్పుడే యింట్లోకొచ్చిన సర్వయ్యను.

"అంతేబాబూ! ఇంతట్లోనే ఎలుగొచ్చేస్తుందండి!" అన్నాడు సర్వయ్య

ఆకాశంలో నక్షత్రాల్లాగా ఆ యింట్లో నవ్వులు విరిశాయి.